మాయమనుష్యులు

ఊరిచివరి పూరికొంపల గుంపుల్లో కూడా తెల్లవారింది. ఇంకా ఖామందులు నిద్దర తేలి ముసుగు విప్పకుండానే కూలిజనం బిలబిలలాడుతూ మెళుకువ తెచ్చుకుంటున్నారు. జల్లెడ గంపలకింద కోడి పిల్లలు తల్లిని వెన్నంటి నడుస్తూ కీచు కీచుమంటున్నాయి. నేలని జీరాడి మట్టిలో దాక్కొన్న గింజల్ని, పురుగుల్ని వేటాడుతున్నాయి.

పోతురాజు యింకా కూలిపనికి లెగనే లేదు. చిరిగిపోయి మట్టి మశానం పూసుకున్న పాత దుప్పటిని నఖశిఖపర్యంతం బిగువుగాలాగి, కాళ్లు గుండెల్లో దాచుకొని నిద్రపోతున్నాడు.

"తెల్లారింది సెగు. ఇంకా పోతునాగ నిద్దరోతన్నావ్. సోములూ ఆళ్లూ కూలికి పోతంటే సెగుసెగు"- పెళ్ళాం గంగులు గదమాయించింది.

మొండి చీపిరితో చరచర కసువ్వుం చిమ్ముతోంది. కోడిపుంజు సోమరుల్ని లేపుతోంది. బాగా బలిసి, ఫ్యాక్టరీ కూత పెడుతోంది. పారిశ్రామికుల స్వేదరుధిగాల్ని పీల్చి, పీల్చి పిప్పిచేయడానికి, బాహాటంగా ఆహ్వానం చేస్తోంది.

విధిలేక లేచేడు పోతురాజు.

"పిడకలయ్యా ఉన్నై, నే 'పెద్దారం' పోయొత్తా గిన్నెలో సల్ది కూడుంది. రాచ్చిప్పలో లచ్చమ్మగోరెట్టిన ఊరగాయుంది ఏసుకుతిని కూలికెల్లు"- గంగులు పోతురాజు నాజ్ఞాపించింది.

"మా అయ్యేడ కెల్లేడే?"

"రమణశ్రీ"

"మీ అయ్య పొలంపోయేడు నీ వింకా నిద్దరే" పోతురాజుకి పూర్తిగా మెలుక వొచ్చింది.

"పోదూ? 'పెదారం' పోతున్నావా? రాబోయేతలికి సిన్న సేపలు, ఎండిరేలు ఎత్తకరా" గంగులు పిడకలగంప నెత్తి నెత్తుకుని, వడుం ఊగులాడిపోతూంటే, జవజవలాడుతూ నడుస్తోంది.

పోతురాజు ముందుకు పోతూన్న గంగులు వైపు మూపు నిగిడ్చి చూస్తూ బంగిన పుల్ల నవుల్తున్నాడు.

"ఏడాదయింది దీన్ని మనువుసేసుకుని. ఇన్నాళ్లు కాపరం బాగానే ఎలగబెట్టింది. ఇప్పుడిదివర కట్లాగాక ఎప్పుడూ 'పెద్దార' మెల్తానో! అక్కడికెల్తానో అని ఏడుత్తది. దీనిసంగతేవిటి సెప్మా?"

"ఆయేల పెల్లినాడు సిక్కిన గుఱ్ఱంమీద కూడ కూకుండి, (గుర్రం సావడానికి చిద్ధంగుంది!) దీన్ని ముందేసుకుని, ముందు డప్పులు బాజేలు వాగుతూంటే, ఎనకాల పెళ్ళోరు పసుపు పాడేలు జల్లుకుంటుంటే భలేలే అనుకున్నా. ఆరోజు ఇట్టంవచ్చినట్టు తిరిగేసేం. కల్లు ముంతలు, ముంతలే ఖాళీసేసేం. అల్లాటి రోజు మళ్లీ ఎప్పుడొత్తదోగాని? రెండొందలు పోతే పొయ్యేయ్. భలే ఐంది సిక్కిందిలే. ఎవడితోన్నా పోతే! అమ్మో!"

పోతురాజుకి, పుల్లనవుల్తూంటే పెళ్లినాటి జ్ఞాపకాలు ఏకరువు పెట్టి కళ్లముందు తాండవమాడుతున్నాయి. తరవాత గంగులు కాపరానికి రావడం, చాలా 'రేతుళ్లు' గడపడం, ఇంకా కాపరం సెయ్యడం, అప్పుడప్పుడు 'యిసయాల'మీద కోపాలు, తాపాలురాడం, సద్దుకోడం, వరసగా కళ్ళల్లో మసులుతున్నై.

పెళ్ళినాడు తను గుఱ్ఱంమీద "ఎల్తంటే" అందరూ తనేపే 'సూసేవోరు' తన గంగులువైపుకూడా. గంగుల్ని తన చేతుల్తో ముందు పట్టుకుని కూర్చుంటే, అందరూ 'సూత్తుంటే' సిగ్గసేది. 'ఆళ్లేవనుకుంటారో?' అని.

"ఏవంటే నాకు సాలా యిసారంగా వుంది. ఏవవుద్దోగాని రోజు కూలి రూపాయలు దీని మొగానే ఏత్తన్నా, కమ్మలు సేయించుకుంటానంటే- ఏవో? ఏం సేత్తదో?"

పోతురాజు సంపాదించిన డబ్బు పెళ్లాం చేతుల్లోనే వేసేవాడు. బజారు సెచ్చాలవీ, గంగులే చేసేది. పోతురాజు తండ్రి దురగడు కూడా రోజుకోరూపాయి సంపాదిస్తే, ఇంటిఖరుచు కవుద్ది.

పోతురాజుకి కూలికి పోవాలనే ఆలోచన అడ్డుపడింది. ఇంతలో పక్కింటి గంగడొచ్చి, "మట్టిపోత ఉంటదంట వత్తావేటి పోతూ!"

ఇద్దరూ కలిసి కూలిపనికి పోయేరు. గంగులింకా ఇంటికి చేరలేదు. ఎప్పుడొచ్చి, కూడొండుద్దో! అనుకుంటూ ముందుకు సాగిపోయాడు పోతురాజు.

2

"ఏటి యిసయం! మా ఉసారుగా ఉన్నావ్" పోతురాజు సీ వెండిగిన్నెలో గంజి తాగుతూ గంగులు 'దిలాసా'గా ఉండడంచూచి అన్నాడు.

"అబ్బే యేం నేదు. 'పెద్దారం'లో సినేమా యేత్తన్నారంట / ఎలదాం"

"సినేమా... నేరానే యెదవ్బొమ్మలు" గంజి పూర్తిచేసి కూడులో రెయ్యిముక్కలు నంచుకుంటూ అన్నాడు.

"నువ్వు రాకపోతే యెల్లు. నే యెల్తా" ఇంతలో కూలికి పోయిన దురగడు గుడిసెలో కాలెట్టేడు.

"అమ్మో / అన్నింటికీ పెత్తందారిపై పోతన్నావ్!"

"ఏం పెత్తందారినమ్మా! యెప్పుడన్నా తీసికెళ్లేవ్ గనకా! ఎప్పుడూ ఈ మురి

వైబ్రో
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరీ
★ బెజవాడ ★

కొంపలో పడేడవడమేనా? సూడూ! ఆ పోచంరాజు పెళ్ళం సూకాలమ్మనంటి, నిండా సోకులు, మొఖానికి బూడిది, ఎలా గుందోసూడు-ఎన్ని సినేవాలుసూసిందో?"

"నీకు లేదనేనా? ఏడుపు"

దురగడు మంచంమీద పడుకోని వగరుస్తున్నాడు.

"ఏంబాబూ! ఎలావుంది"

"ఏం నేదురా! గుండెల్లో నొప్పెడతంది. అడెపోద్ది."

"ఎందుకు బాబా! కూలికెళ్లేవ్! గుండి నొత్తుంటే"

"గంగూ! ఏణ్ణీల్లు యెట్టవే."

"పుల్లా పిడకా ఏం నేదు. ఎట్టానీళ్లొత్తై"

"అన్నీ అమ్మేసుకేడవపోతే అట్టేపెట్టుకోవేంటి? ఇంటో కూకుండేదానివి-కానిస్నేరుకొత్తే నీ సామ్మేంపోద్దేటే?"

"అయ్యొయ్యొ! ఇంటో కూకుంటనాన? సోద్దెం సెపుతుంటివి! నీ కూళ్లోకి సేపలెల్లా గొచ్చినై రెయ్యి లెలాగొచ్చినై."

గంగులు మాటల్లో ఎదురుతిరిగింది. పోతురాజు మాటంటే సూటిగా జవాబు చెపుతోంది.

"ఏణ్ణీళ్లెట్టమంటే ఏటే ఏసాలేత్తన్నావ్?"

తండ్రిమాస్తే, మంచంమీద వగరుస్తున్నాడు. "పోతులాగమేసి, సినేవాలకెల్తదంట" గంగులుమీద చెయ్యి చేసుకోపోయేడు.

"మతిపోతందేట్రా! ఏంవెఱగని పిల్ల! ఏదో పేడాపుల్లా ఏరుకుని డబ్బులు సేసుకుంటుంది. దానిమీద ఇరగబడతావేం? సాల్లే ఊరుకో."

గంగులు కళ్ళల్లో నీళ్లు తిరిగేయి.

"సావలేని బతుకు బతికేను. ఎందుకొచ్చింది. నే నెక్కడకన్నా పోతాను-" మనసు మాటాడింది.

సంజచీకటి పడుతోంది. గుబురు పొదలలో ఏవో రొదల సొదలు. పోతురాజు "మిల్లు"లోంచి వస్తున్నాడు. భార్యసంగతి తనకి సెమ్మదిగా ఆ చూకీ తెలిసింది. "పెద్దారం"లో ఎవణ్ణో మరిగిందంట! పిల్లా పిడకా సేసుకుని, రూపాయి - పాపాయొత్తే కాఫీలు, ఉపమాలు మింగి తింటంది. ఆ మొగుడోడితో జలసాగా తిరుగుతోంది. ఏం యేసం! ఏం యేసం! నా మీసంలో పౌరుసం ఎఱగదేమో నంజ, ఇయ్యాళ ఎల్లొద్దన్నా పెద్దారం' ఏంజేసిందో? ఆ డెవడో మిలటరీనుంచి దిగినోడేనంట. దీనూరువాడేనంట! అందుకేదీనే సాలు సాగుతున్నాయ్. ఎరుగున్నవోడు దగ్గిర దీనే సాలు సాగుతున్నాయ్."

పోతురాజు మనసులో గంగుల్ని గురించి ఆలోచనలు పోయాడు.

గుడిసెలో అడుగు పెట్టేడు.

(46-వ పేజీ చూడండి)



మారు మనువులు

(9-వ పేజీ తరువాయి)

గంగులు రుసరుసలాడుతూ ముసులుతోంది. ఏం మాటాడకుండా పోతురాజు కూడు కడుపునింపుతున్నాడు. "ఎక్కడికెళ్లిందో సూత్తాంగా."

చెయ్యి కడిగేసుకుని చుట్ట జాగర్తగా వెలిగించాడు. బుసబుస పొగవదుల్తా కమ్మని వాసన అనుభవిస్తున్నాడు. గంగులు గిన్నె ముందెట్టుకోని కూడు కుడుస్తోంది.

ఆకాశంలో చంద్రుడు వెన్నెల భోజనం పెడుతున్నాడు గేవతలికి.

గంగు ఇవతలికొచ్చి చెయ్యి కడుక్కుంది. పోతురాజు తండ్రితో బాతాఖానీ కొడుతున్నాడు. మాటలు పూర్తయ్యేసరికి తొమ్మిదగంటల, పదిగంటల రాతిరి కావచ్చు.

చంద్రుడు చల్లని వెన్నెలలో కాముకులను గిలిగింతలు పెడుతున్నాడు.

"గంగూ"

"..."నిశ్శబ్దం.

మళ్ళీ పిలిచేడు.

గంగులు కళ్లు మిటకరిస్తూ దేన్నిగురించో ఆలోచిస్తోంది.

పోతురాజు మళ్ళీ కేకలేసేడు.

"గంగులూ!"

"ఏంటి ఊరికే కేకలు" విసుక్కుంది.

"ఇలారా ఇక్కడడుకో సల్లని యెన్నెల్లో" తనపక్క మాపెట్టేడు.

గంగులు రాయిలాగ కదల్లేదు.

"నిన్నే పడుకోమంట. నా పక్కలో అడుకో"

"ఏటి అత్తమానూ"

"..............."

"నాకొంట్లో బాగానేదు. ఏంసెయ్యమంటవ్."

"రోజూ ఇదోయేసం నాగుంది. రోజూ బాగానేదేటి! ఇయ్యాల్టికే"

"నేను రానంటే రానేను"

"బలమంతం సేయించుకోకు. నీ సంగతి నాకు తెలవదనుకున్నావా బోసిడిక్క"

పోతురాజు కోపంతో వళ్లు మీదా తెలీకుండా గంగులుమీద పడ్డాడు. గంగులు విదళించుకోబోయింది.

పోతురాజు గంగుల్ని మూలకు విసిరికొట్టి గిజాయించి, తోసేసేడు. రంయిమని పక్కమీదికి పోయి తగ్గని నిశ్వాసంతో ఊర్పు లెగబోస్తూ కళ్లుమూసుకున్నాడు.

మూలపడిపోయిన గంగులు తేరుకుంది. మెల్లిగా పాములా కదిలింది. నెమ్మదిగా వంటింట్లోకి పాకిపోయింది. ప్రశాంతంగా పోతురాజుకి నిద్రపట్టలేదు. తీవరమైన కలలు ఆ శ్రామిక జీవిని నూతన ప్రపంచంలోకి లాక్కుపోయినై. ఏదో సంఘర్షణాయత్తమైన స్వాప్నిక జగత్తు అతని మనసుకి (నిదురించినా) పని చెప్పింది.

3

తెల్లవారేటప్పటికి, మొండి చీపరి చప్పుళ్లు వినిపించలేదు. ఇల్లూడ్పుల సందళ్లు పోతురాజుని, దురగణ్ణి మేలుకొల్పలేదు. జానపదుల పాట రాగాలు తీసుకుంటూ పాడేది నేడు వారిద్దరి చెవుల్లో దూరబడలేదు.

రోజూ తన ముఖంమీది ముసుగు ఊడలాగే గంగులు ఇవాళ ఆ పనికి రాలేదు. పోతురాజు వళ్లు విరుచుకుంటూ లేచేడు.

"గంగూ" నిద్రమత్తులో నే కేక పెట్టేడు. గంగు లక్కడికి రాలేదు సరిగదా పలుకైనా లేదు. ఇంతెందుకు? గంగులు ఆయింట్లోంచి అర్ధరాత్రి అర్ధరాత్రి పారిపోయిందంటే ఏ గొడవాలేదు. తను చేసుకున్న మొగుణ్ణి వదిలేసి, లేచిపోయింది.

"అడూ ఇదీ పానేసుకుంటారు. లేకపోతే అద్దరేతిరి దీని కెన్నిగుండెలుంటై ఎగ్గాయించడానికి" పోతురాజు కేకలేసేడు. దురగడికి కోడలు ఎగదొబ్బడంతోనే, మనసు చివచివలాడింది.

"ఎంత ఖిల్లాడీ సేసిందో సూసేవురా! రాడీ ఏవిడీరండ"

"ఉత్తినే పోయిందేటి?"

పోతురాజు డబ్బు దాచుకొనే గూటిలో ముంత చూసేడు. గుండెలు గుభేల్‌మన్నట్టు చిల్లిగవ్వయినా లేగు. అందులో, చిల్లరమల్లర కానీ దమ్మిడీ కలుపుకొని, పాతిక, ముప్పై రూపాయలుంటాయని పోతురాజు అంచనా.

గూడెంలో వాళ్ళందరూ, ముక్కులు విూద వేలేసుకున్నారు. ఎంతకైనా తెగించిపోయిందిరా ఆడది! పోతురాజు తన గుండెని ఎవరో దొంగిలించినట్టు ముసలసాగాడు. రెండుమూడు రోజులువరకు అతనికి కూలిపనికి పోడానికి తెమలనే లేదు. విచారంతో మెదడంతా కదిలిపోయింది.





పిచ్చివాడిలా వెంగటిల్లిపోయేడు లేచిపోయిన దానిమీద.

"రెండోందలెట్టి పెళ్లిసేసుకున్నాకా, రెండేళ్ళన్నా కాపరం ఎలగబెట్టకుండా నే ఎగేసిందే! ఇల్లా సేత్తదని కల్లోఅన్నా నుకోనేదే! నేనెందుగ్గిట్టనేదో దీని సొగచుకి. రాతిరి తన్నడం మానాన్నె ఈ సిక్కొచ్చింది. ఆ డెవడో యెదవనాయాల ఎత్తుకుపోయేడు"

వాడనేటప్పటికి, పోతురాజు కాలు గాలిన పిల్లిలా గెంతేసేడు. "ఎవడ్రా ఆడు నా పెళ్లాన్ని లేవగొట్టుకెళ్లినోడు? మక్కెలు ఇరగ్గొట్టి డొక్క సీల్చి డోలుగట్టి, ఆడు సేసిన గొప్పదనం గోలెట్టి డోలువాయిత్తా. డోలువాయిత్తా" పోతురాజు పౌరుషంతో మీసాలు రోసాలు, మెలికలు తిరిగిపోయినై.

మళ్లీ గంగులు మనసులో నిలబడింది. "ఛీ లేచిపోయింది యెదవనంజ! ఛీ! ఛీ! ఎంగిలికూడు! లేసిపోయిందాన్ని మళ్ళీ ఏలుకోడం పిచ్చోడిపని. మారుమనువు సేసుకుంటే!"

పోతురాజు గంగు స్వరూపాన్ని మనసులోంచి తొలగించుకోలేకపోతున్నాడు. ఆ నవనవలాడే యౌవనపు పొంకం, ఆ రొమ్ముల బింకం, అతన్ని మాటిమాటికి కలవరపరుస్తున్నాయి. మళ్ళీ అలాంటిది దొరుకుద్దా? ఆ జిలిబిలి, ముద్దుగా మూర్తీభవించిన పెదవుల జంట పోతురాజు కళ్లలో ప్రతిఫలిస్తోంది.

ఎలాగైనా తిరిగి తెచ్చుకుంటేనో? తన వస్తువు మఱొకడి చేతిలో నలిగిపోతుంటే ఎలాగుంటుంది వెంటనే లాక్కోవాలని బుద్ధిపుడుతుంది.

తప్పేంలేదు! ఏదో అలిగిపోయుంటది. తన కాళ్ళు 'పెద్దారం' జోరుజోరుగా లాక్కుపోయాయి. "ఎళితే ఎళ్లేను గాను దాన్నిగురించి ఏం వొకబు సేయకూడదు."

ఇతనికి తెలీకుండా నోరు వాకబు సేసేసింది. అతనెవరో క్రొత్త. మిలటరీనుంచి దిగేడు. ఆ వూళ్లో కొన్నిరోజులున్నాడు. అతనిదివరకట్నుంచీ, గంగులు నెఱుగును. గంగులు ఊరే తనదీనీ!

పోతురాజు ఆ వివరాలన్నీ సాధించేడు. ఓ ఏభైరూపాయలు, కమ్మలు తాకట్టుపెట్టి తెచ్చి, రైల్లో ఎక్కాడు.

అదొక చిన్న పట్టణం. దానికి దగ్గరలో ఒక పల్లె. ఆ పల్లెలో ఉంటున్నారని తెలిసి, అక్కడికెళ్లేడు. ఏం మొగం పెట్టుకుని దాన్ని రమ్మని అడుగుదామనుకున్నాడో?

ఆ మాలపల్లిలో అడుగుపెట్టేడు. ఫలానా, ఫలానా, ఇదీ సంగతి ఇక్కడున్నాడా?

గుడిసెల్లోవాళ్లు పోతురాజునిచూచి పకపక నవ్వేరు. నాలుగు చీవాట్లుపెట్టి పొమ్మన్నారు.

"ఎందుకొచ్చావయ్యా ఇక్కడికి; మతినేదూ? తుమ్మితే ఊడిపోయే ముక్కెంత కాలం వుంటుంది? నీ పిచ్చిగాని, అలా లేసిపోయిందాన్ని మళ్లీ ఎలా ఏలుకుంటావయ్యా? ఎంగిలికూడు! ఆ మిలిటరీవోడు అప్పుడే మకాం ఎత్తేసినోడు, రెండు రోజులుండి, ఎక్కడికెల్లిందీ తెలీదు. పిచ్చోడివిలాగున్నావ్. ఎప్పుడూ ఇలాగ బయల్దేరమాక" పోతురాజు అంతమంది నెదిరించి, కిక్కురుమనలేక, ఖాళీ చేతుల్తో గుడిసె చేరుకున్నాడు. ఇక మళ్ళీ గంగులుగురించి ప్రయత్నం చేయలేదు.

4

కాలం ముందుకు దూసుకుంటూ పోతోంది. పోతురాజు మనసు ముందుకు ఉరకలేస్తోంది పశు కామంతో. పాడు కొంపలన్నీ తొక్కి పాడుతోవ పట్టేడు. దురగడు కొడుకు విచ్చలవిడితనంచూచి మొత్తుకున్నాడు.

"మారుమనువుసేసుకోరాబాబూ సంపక"

"ఏం బాబూ! ఎవళ్లైనా ఇలాగేసేసి, ఏడుత్తారు. ఇల్లాగే పోనిద్దు బాబు."

"కూడూకుమ్మ ఎవరొండుతారు?" తండ్రి బలవంతంతో సరేలే" అని ఒప్పుకున్నాడు. మారుమనువు 'కావేలమ్మ.' ఒక వందరూపాయ లిచ్చి తెచ్చుకున్నాడు.

తల్లిదండ్రులికి పిల్ల బరువై అమ్ముకుంటారు. అంతోయింతో డబ్బిచ్చి, మొగవాడు కొనితెచ్చుకొంటాడు. అంత పెట్టుబడి మగవాడిదే. ఈ మనువైనా అంత నిజాయితీ అయిందికాదు. తన మొగుడొదిలేస్తే, పోతురాజు బాహుల్లోకి వచ్చింది కావేలమ్మ.

వచ్చి అర్నెల్లు కాలేదుకాని, పోతురాజుతో అరవై తగువులు తెచ్చుకుంది. ప్రతీదానికి మూతిబిగింపు. కోరిన కోరికలు తీరచకపోతే పోతానని బెదిరింపులు, అదలింపులు. 'దీనితో ఎలాగ చచ్చేది?' అనుకున్నాడు పోతురాజు.

కావేలమ్మని కూలికి నాలికి రమ్మంటే రానసేది.

"మీరిద్దరు మొగోళ్ళు తెత్తంటే నేను కూడా ఎందుకంట"

అప్పటికి కావేలమ్మ చూపులు చూస్తుంటే

సువర్ణ మేహ వంగరాజీయం

బలహీనత, నడుమునొప్పులు, కీళ్ళనొప్పులు. కాళ్లమంటలు, మూర్ఛ, నోటిపూత, రక్తపిత్తము, అతిమూత్రము, మధుమేహము, ధాతునష్టము, జీర్ణించిన గనేరియా, స్త్రీలశ్వేత, రక్తప్రదరములు మొ॥ సమస్తమేహములకు రామబాణము. తులం రు 12/- వి. పి. అ 14.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

పోతురాజుకి కళ్లు మండిపోయి, చెమటంతా ఆవిరై పోయింది.

"నువ్వుగూడా దానినాగతన్నులుతింటవ్"

"కొడితేకొట్టు. నీయిట్టం. నే కాపరం సెయ్యలే నొక్కనివుంసం"

"కొమ్ములు తిరిగినయ్యే జాగర్త. కళ్లు దగ్గరుంచుకొని మసులుకో"

కావేలమ్మ కళ్లు దగ్గరగా ముడుచుకొని, ముసుగుదన్ని పడుకొంది.

"దీనిసంగతేటి! మాటాడితే పోతానంటది. ఇదివరకటోణ్ణిగురించి నా దగ్గర సెప్పద్ది. బుద్ధుండా ఏవన్నా? ఛీ! ఆడదాన్ని నమ్మగూడదేయ్. సుట్టకాలిసి, ఎఱ్ఱగా ఊది దాని కంటో తిప్పినా పాపం నేదు. మొగోడీ తల ఎంత కట్టపడతన్నాడో ఎఱగక్కరలేదు. ఎప్పుడన్నా సల్లటిమాట ఇనబడద్దేమో అని సూసేను. అబ్బే! ఎప్పుడూ దాని తస్సాదియ్యా రుసరుసలే!"

కావేలమ్మనిగురించి పోతురాజు విరోధించాడు. 'పోతేపోయింది రేపే ఇంటికి తగిలేద్దాం' అనుకున్నాడు.

మర్నాడు కావేలమ్మను ఇదివరకు చేసుకున్న మొగుడొచ్చి 'కావేలమ్మని తిరిగి ఏలుకుంటా తీసుకుపోతా' నన్నాడు. కావేలమ్మక్కూడా ఇష్టమయింది అదేపటో గాని. పోతురాజు ఏలి (ఆలి) నాటి శని వదిలిపోయినట్టు భావించి పొమ్మన్నాడు. కావేలమ్మ పాతమొగుడితో కలిసి చక్కా పోయింది.

"పసువుల్లా సంచరితన్నాం. ఆడోదిలేత్తే ఈడు. ఈడోదిలేత్తే ఆడు" అన్నాడు పోతురాజు.

దురగడు మారుమనువుకూడా చెడిపోయినందుకు నొచ్చుకున్నాడు. ఇంటికో ఆడదన్నా లేకపోతే ఎలాగుంటది? సిన్నబోయి. ఆపదొండిన కూగుపులుసే మొగోడి గొంతులో దిగజారద్ది జావలాగ. పోతురాజుకు కాపరం చేసుకుంటున్న చెల్లెలొకర్తుంది. అందాక కూడూ కుమ్మా చేసి పెట్టడానికి దురగడు అల్లుడితోకూడా రావించాడు.

5

కాలం ముందుకు నెట్టుకుపోతుంది. ఒక సంవత్సరం వనకాల ఒక సంవత్సరం నాటకం ఆడాయి. దురగడొకనాడు తీరుబడిగా ఆలోచనతో అన్నాడు.

"ఒరేయ్! అబ్బాయీ! నువ్వు పెళ్లి సేసుకోపోతే మన వొంసం, కొలం నిలబడేటట్టు! మంతోనే ఈ గిరిజాలోళ్ల వొంసం అంతమయ్యేట్టుంది. ఎల్లాగయినా నీ సత్తువమీనే ఆధారపడుంది."

పోతురాజుకు పెళ్ళిళ్ల సరదా ఉంది గాని, "ఏడు రోజులు కాపరంసేసి, ఎగ్గొట్టేత్తారు ఎదవలు" అని వెనుకంజ వేస్తున్నాడు.

దురగడి బలవంతంమీద మారుమనువు చేసుకోక తప్పలేదు పోతురాజుకి. దూరపు సంబంధాన్నే ఎన్నుకున్నారు. చీటికి మాటికి ఎగిరిపోతా ననకుండా.

ఈ మూడో మనువు బంగారమ్మ. అంతబాగాలేక వళ్లంతా చీకట్లాగున్నా చేసేసుకున్నాడు. దీని అందాని కెవరూ ఆశించరు. తనకు శాశ్వతంగా నిలబడుతుంది. భర్తకుడు సరకుమీద గ్యారంటీ ఇచ్చినట్టుంది ఈ మనువు. దూరసంబంధంలో మంచి ఉంది. తనవాళ్లయితే దూరంగా వుండడంవల్ల పారిపోడానికి వీల్లేదు. కాని వాళ్లవుతే కక్షలూ, కలహాలు లేకుండా సంబంధంసాగి, అభిప్రాయం అభిమానం ఉండొచ్చు. అందుకే నేను చేసుకున్నా ననుకున్నాడు పోతురాజు. బంగారమ్మ బంగారం కాకపోయినా, కనీసం ఇనుమైనా అనుకోకతప్పదు.

ఈ మనువు స్థిరంగా నిలబడుతుందని పోతురాజు గట్టిగా నమ్మకున్నాడు. అలాగ చేయించి, చూడమని 'సత్తెమ్మతల్లికి బలిసిన కోడిపుంజును బలిచ్చి, ఉపహారం పెట్టుకున్నాడు.

పోతురాజుకి కాలం కలిసొచ్చి, ఒక పొలంలో పాలికి కౌలుకింద కుదిరేడు. దురగడింకా చచ్చిపోకుండా, కూలిపనికి పోతున్నాడు. బంగారమ్మకు లేచిపోయే స్త్రీ సాహసం లేక పోతురాజు బలమైన బాహువుల్లోనే చిక్కుకుంది.

ఒక సంవత్సరంలో దురగడి 'గిరిజాలోరి' 'వొంసం' నిలబెట్టడానికి, ఒక మొలక పుట్టింది. ★

జంతువులు-పక్షులు

(4-వ పేజీ తరువాయి)

రకరకాలుగా ఉంటాయి. కొన్ని ఎప్పుడూ క్రూరంగానే వుంటాయి. కొన్ని ఆకలిగా వున్నప్పుడే క్రూరంగా ఉంటాయి. చెన్నపట్నం ప్రదర్శనశాలలో వున్న మేరీ, ఫ్రాంక్ అనే రెండు పులులు సాధారణంగా సాధువుగానే వుంటాయి; అప్పుడప్పుడు ప్రదర్శనశాల బంట్రోతులు, ఇతరులు వాటిని ముట్టుకొని ఆడిస్తారు కూడాను; అయితే వాటిని ఎల్లవేళలా నమ్మి ఊరుకోవటం క్షేమం కాదనుకోండి.

పులులు సింహాలకంటే శౌర్యం, చురుకుదనం గలవి; వీటిఅరుపు గాండ్రుమన్నట్టు దీర్ఘంగా వినిపిస్తుంది. వేటాడేటప్పుడొక రకంగా ఆడపులిని చూసినప్పుడొక మారిగా, కోపంలో వున్నప్పుడింకొక రకంగా గాండ్రిస్తాయి. ఆడపులి గర్భధారణ కాలం 98 నుండి 110 రోజులు. ఒక్కోసారికి రెండు మూడు పిల్లలను పెడతాయి. పన్నెండునుండి ఇరవై ఒక్కఏళ్ల వరకూ బ్రతుకుతాయి. ★

కార్బైడ్



కొత్తలాంతర్లు, ధరలు తగ్గించబడినవి. 5 సం॥లు గ్యారంటీ. గవర్నమెంటు ఆఫీసులలో అప్రూవు కాబడినవి. మంచి ప్రకాశవంతమైన వెలుతురు యిచ్చును. వెంటనే ఆర్డరివ్వండి. అంత తక్కువ ఖరీదుకు యితరచోట్ల దొరకవు. ఖరీదు రు 18/- లు పోస్టేజి వగయిరా రు 5/- లు మూడువారాలు తర్వాత ఖరీదు రు. 36/- లు.

INTERNATIONAL TRADERS
(A. D.) PBox 6756, CALCUTTA-7.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.